పనుల్లో జాప్యం.. పూర్తికాని లక్ష్యం

- 'మనఊరు–మనబడి'కి 11 పాఠశాలలు ఎంపిక
- సుమారు రూ.2.10 కోట్లు మంజూరు
- ఏడాది దాటినా పనులు అసంపూర్తి


చుట్టూ గోడ లేని సుందరగిరి జెడ్పీపాఠశాల

చిగురుమామిడి: మండలంలోని 17 గ్రామాల్లో 35 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. మనఊరు–మనబడికి 11 పాఠశాలలు ఎంపిక కాగా ప్రభుత్వం మరమ్మతుల కోసం 2022–23 సంవత్సరానికి రూ. 2.10 కోట్లు మంజూరు చేసింది. అయినా ఇప్పటివరకు పనులు పూర్తికాలేదు. దీంతో విద్యార్థులు వర్షాకాలంలో వరండాపై కూర్చోని చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికి పనుల్లో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోంది. పాఠశాలల గదుల్లో ఉన్న మైనర్, మేజర్ రిపేర్లతో పాటు అన్ని గదులకు విద్యుత్ సౌకర్యం, విద్యార్థులు కూర్చునేందుకు బెంచీలు, కిటికీలు, డోర్‌లకు మరమ్మతు, డైనింగ్ హాల్, పాఠశాలకు కలరింగ్, కొత్తగా తరగతి గదులను ఈ నిధులతో నిర్మించవచ్చు. సుందరగిరి, చిగురుమామిడి, ఇందుర్తి, నవాబుపేట్, రేకొండ, చిన్నముల్కనూర్ ప్రాథమిక పాఠశాలలకు ఒక్కో స్కూల్‌కు రూ.18 లక్షలు, చిగురుమామిడి, సుందరగిరి, రేకొండ, నవాబుపేట్ జెడ్పీ పాఠశాలలకు రూ.18 లక్షలు, ఇందుర్తి జెడ్పీపాఠశాలకు రూ.30 లక్షలు మంజూరయ్యాయి. కానీ పనుల్లో మాత్రం పురోగతిలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

యాభై శాతం పనులు మాత్రమే పూర్తి

సుందరగిరి, చిన్నముల్కనూర్ ప్రాథమిక పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తి చేయగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ప్రారంభోత్సవం చేశారు. మిగిలిన తొమ్మిది పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయి. ఎస్‌ఎంసీ చైర్మన్లు, ఆయా గ్రామాల సర్పంచుల సమన్వయంతో పనులు జరుగుతున్నా పూర్తి కావడం లేదు. మండల, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించకపోవడంతో పనులు పూర్తి కావాల్సిన గడువు ముగిసిపోయింది. 2022 మార్చి నుంచి 2023 జూన్ 12లోపు పూర్తికావాల్సి ఉంది. ఇప్పటికైనా పాఠశాలలను సందర్శించి మరమ్మతు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

పనులు కొనసాగుతున్నాయి



మనఊరు–మనబడికి పాఠశాల ఎంపికైంది. ప్రభుత్వం నుంచి రూ.30 లక్షలు మంజూరు కాగా పనులు కొనసాగుతున్నాయి. రెండు గదులు నిర్మిస్తున్నారు. వాటికి స్లాబ్‌పడింది. మేజర్, మైనర్ రిపేర్లు ఉన్నాయి.

– ఉస్మాన్‌పాషా, ఎస్‌ఎంసీ చైర్మన్, ఇందుర్తి

మైనర్ రిపేర్లు పూర్తయ్యాయి



మనఊరు–మనబడి కింద పాఠశాలకు రూ.18 లక్షలు మంజూరయ్యాయి. మైనర్ రిపేర్లు పూర్తయ్యాయి. అన్నిగదుల్లో కరెంట్ సౌకర్యం కల్పించాం. రంగులు వేయడం, బెంచీలు రావాల్సి ఉంది.

– రవీందర్‌రెడ్డి, హెచ్‌ఎం, జెడ్పీఎస్‌ఎస్ సుందరగిరి

పర్యవేక్షిస్తున్నాం



పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. ఎప్పటికప్పుడు పాఠశాలలను పర్యవేక్షిస్తున్నాం. పలు సూచనలు సలహాలు ఇస్తూనే ఉన్నాం. త్వరలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో, చిగురుమామిడి

సామాజిక తనిఖీ ప్రజావేదిక


మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్

చొప్పదండి: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చిలుక రవీందర్ అధ్యక్షతన ఈజీ ఎస్ పనులపై సమీక్ష జరిపారు. చిన్నచిన్న పొరపాట్లు మినహా ఆడిట్ పూర్తి చేశామని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీలత రెడ్డి, ఎంపీడీవో స్వరూప, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంటులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి

గన్నేరువరం: కలెక్టర్ గోపిని శుక్రవారం జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి కలిశారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ. మండలంలోని వివిధ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ లింగాల మహేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బద్దం తిరుపతిరెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గూడూరి సురేశ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

భూమిపూజ


భూమిపూజ చేస్తున్న సుడా చైర్మన్ జీవీఆర్

మానకొండూర్: మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం భవన నిర్మాణానికి శుక్రవారం సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే నిధులు రూ.నాలుగు లక్షలతో భవనం నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీలు పిట్టల కవిత మధు, ఉండింటి సులోచనశ్యాంసన్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, రాచకట్ల సుదర్శన్, వెంకటస్వామి పిండి సందీప్, సత్యనారాయణ, మల్లేశం, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దిలో వైద్యశిబిరం


పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

మానకొండూర్: మండలంలోని వెల్దిలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. వెల్ది ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు జ్వరాల బారిన పడ్డ వారికి వైద్య పరీక్షలు చేసి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అంతకుముందు గ్రామంలో డ్రైడే నిర్వహించి ఇంటిపరిసరాల్లో నిల్వ నీటిని తొలగించారు. దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ బియబాని, హెచ్‌ఈవో రమేశ్, వైద్య సిబ్బంది జుబేర్ తదితరులు ఉన్నారు.

సన్మానం


పీఏసీఎస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న రైతులు

చొప్పదండి: జాతీయ స్థాయిలో నాస్కాబ్ ఎంపికలో చొప్పదండి పీఏసీఎస్ మొదటి స్థానంలో నిలవడానికి సహకరించిన వారందరి సహాయ సహకారాలు ఎప్పటికీ ఉండాలని జాతీయ ఉత్తమ పీఏసీఎస్ అవార్డుకు ఎంపికైన చైర్మన్ వెల్మ మల్లారెడ్డి కోరారు. మండలంలోని గుమ్లాపూర్ రైతులు, నాయకులు శుక్రవారం చైర్మన్‌తోపాటు సీఈవో క్లో తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో సహకార సంఘాల నిర్వహణలో మొదటి స్థానంలో నిలిచి చొప్పదండి కీర్తి పతాకం ఎగురవేయడంలో రైతుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. ముద్దం కుమార్, బీసవేని రాజశేఖర్, కర్ర సందీప్, పాల్గొన్నారు.

వెదిరలో మట్టి సేకరణ


మట్టి సేకరణ చేస్తున్న బీజేపీ నాయకులు

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో శుక్రవారం బీజేపీ నాయకులు మేరా దేశ్ మేరా మాటి కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి మట్టి సేకరించారు. రామడుగు మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏడెల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి బాల్‌రెడ్డి, మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సైదాపూర్: మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బొమ్మా శ్రీరాం చక్రవర్తి 'నాదేశం నా మట్టి' కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్యం, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి పుట్టిన గడ్డ నుంచి మట్టి మట్టి సేకరిస్తున్నామని చక్రవర్తి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అదృశ్యం కేసు నమోదు

జమ్మికుంట: మతిస్థిమితం లేని ఓ మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ శ్రీధర్ శుక్రవారం తెలిపారు. మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన ఎరువ మధునక్క తమ్ముడు రాజనర్సు ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తోంది. రాజనర్సు కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లిరాగా ఇంటివద్ద మధునక్క కనిపించలేదన్నారు. రెండు రోజులుగా ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో రాజనర్సు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ వివరించారు.

బియ్యం అందజేత

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని జూపాక గ్రామానికి చెందిన ముంజ రజిత ఇటీవల మృతిచెందారు. ఆమె కుటుంబ సభ్యులకు శుక్రవారం ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బల్మూర్ వెంకట్ యాభై కిలోల బియ్యం పంపించగా కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి సదయ్య అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాషబోయిన రాజయ్య, చేపూరి ఐలయ్య, దిలీప్ పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

హుజూరాబాద్‌రూరల్: సరైన ఓటు వినియోగంతోనే దేశాభివృద్ధి సాధ్యమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం, జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రమేశ్‌బాబు అన్నారు. శుక్రవారం సింగపూర్ గ్రామం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందన్నారు. ప్రలోభాలకులోనై ఓటును పాడు చేసుకోవద్దన్నారు. ఓటు మీదనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. అనంతరం ఓటరు నమోదులో అనుసరించాల్సినటువంటి ప్రక్రియలు గూర్చి వివరించారు. తిమ్మాపూర్ తహసీల్దార్ కె.కనకయ్య, ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.శంకర్, డాక్టర్ వీవీఎస్ హనుమకుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పద్దెనిమిదేళ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కరీంనగర్ జిల్లా సహకార సంఘం అధికారి రామానుజన్‌చార్యులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ఓటరునమోదుపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుమారస్వామి, కరస్పాండెంట్ ముష్క వీరరాజు, అధ్యాపకులు హరీశ్, అంజిబాబు, రమేశ్, సాగర్, చంద్రయ్య, తహరా, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జిల్లా ఎన్నికల యాంత్రాంగం ఆధ్వర్యంలో ఓటరునమోదుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా యూత్, స్పోర్ట్స్ ఆఫీసర్ రాజవీరు మాట్లాడుతూ.. 18 సంవత్సరా లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటుహక్కు వినియోగం వివరించారు. వీణవంక తహసీల్దార్ తిర్మల్‌రావు, ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్, ఈఎల్‌సీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎంబాడి రవి, అధ్యాపకులు శ్రీలత, సువర్ణ, మోహన్‌రావు, భీంరావు, శ్రీనివాస్‌రెడ్డి, రవిప్రకాశ్, మహేందర్‌రార్, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.



జమ్మికుంట: విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారి

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

తిమ్మాపూర్: గ్రామాలు పరిశుభ్రంగా ఉండటానికి సారథులు, వారధులు పారిశుధ్య కార్మికులని వారి బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీవో రవీందర్‌రెడ్డి అన్నారు. యూనిసెఫ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల పారిశుధ్య కార్మికులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమం, ఆరోగ్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులకు రక్షణ కవచాలు, బీమా సౌకర్యం ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై మాట్లాడారు. కార్యక్రమ సమన్వయకర్త కిరణ్ కుమార్, తిమ్మాపూర్ పంచాయతీ కార్యదర్శి కోరుకంటి మహేందర్‌రావు, యూనిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్ రవీందర్.. కార్మికుల రక్షణకు పీపీఈ కిట్స్ తప్పక ఇవ్వాలని, బీమా సౌకర్యం కలిగి ఉండాలని సూచించారు. ఆరోగ్యంగా ఉంటేనే పల్లెలు పరిశుభ్రంగా ఉంటాయని చట్టపరంగా పారిశుధ్య కార్మికుల హక్కులు బాధ్యతల గూర్చి వివరించారు. వైద్య అధికారి డాక్టర్ నాగ శేఖర్ మాట్లాడుతూ.. పనివేళల్లో రక్షణ కవచాలు ధరించాలని సూచించారు. కార్యక్రమంలో మండలంలోని 50 మందికిపైగా కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసి రక్త నమూనాలు సేకరించారు. యూనిసెఫ్ ప్రాజెక్టు, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన తిమ్మాపూర్ గ్రామ పంచాయతీకి అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీవో కిరణ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ రాజశేఖర్, రికార్డ్ అసిస్టెంట్ అనిత, డాక్టర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

రైతుబీమా వివరాలు సేకరణ

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కేశవపురం గ్రామానికి చెందిన రైతు పాతకాల శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని వ్యవసాయ అధికారులు శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా రైతుబీమా వివరాలను ఏఈవో చెల్పూరి లక్ష్మణ్ సేకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.ఐదులక్షలు(బీమా)అందుతాయని, సంబంధిత పత్రాలను అందజేయాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ టీచర్లకు సన్మానం


కవితను సన్మానిస్తున్న టీచర్లు, విద్యార్థులు

ఇల్లందకుంట: మండలంలోని సీతంపేట ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాస్‌రెడ్డి, చిన్న కోమటిపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కవిత ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. వీరిని తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఆయా గ్రామాల సర్పంచులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ వెంకటస్వామి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఓదెలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డిని..

గద్దర్‌కు నివాళి


నివాళి అర్పిస్తున్న సభ్యులు

తిమ్మాపూర్: కళామతల్లి ముద్దుబిడ్డ గద్దర్.. ప్రజల గుండెల్లో ఆయన పాటలు చిరస్థాయిగా నిలుస్తాయని మండలానికి చెందిన ప్రజా కళాకారుల మండలి – ప్రజా ఐక్య వేదిక సంఘం సభ్యులు అన్నారు. నల్లగొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మండలానికి చెందిన కళాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా గద్దర్ చిత్రపటానికి కళాకారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన కళాకారులు తమ గళంతో గద్దర్‌ను కీర్తించి, కొవ్వొత్తులతో నివాళులర్పించి రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. గద్దర్ లేని లోటును ఎవరు తీర్చలేరని, తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ధూం ధాం వ్యవస్థాపకుడు, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సర్పంచ్ దమ్మనవేని శోభనర్సింగరావు, ఎంపీటీసీ పద్మ, ఎంపీపీ కేతిరెడ్డి వనితా దేవేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అలివేలు సమ్మిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిల కొమురయ్య, సీపీఐ మండల కార్యదర్శి తిరుపతి, సర్పంచులు రావుల రమేశ్, మేడి అంజయ్య, రెడ్డి త్రివేణితిరుపతిరెడ్డి, బొజ్జ తిరుపతి, కళాకారులు ఎలుకపెల్లి శ్రీనివాస్, బొజ్జ ఎల్లయ్య, తటిపెల్లి జంపయ్య ,మార్క సారయ్య గౌడ్, పారునంది రాజయ్య, దుర్గం శ్రీనివాస్, సదిర రవి, బొజ్జ ఐలయ్య, మామిడి ఎల్లయ్య, జెల్ల అజయ్, రాయమల్లు పాల్గొన్నారు.

జీఎంపీఎస్ నాయకుల ధర్నా


ధర్నా చేస్తున్న గొల్ల కురుమలు

గన్నేరువరం: ప్రభుత్వం నట్టల నివారణ మందులు, టీకాలు సరఫరా చేసి ఆదుకోవాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్యశాల ఎదుట శుక్రవారం సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జీల ఎల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం మండల అధ్యక్షుడు సందవేని ప్రశాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ జీల కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. జూన్‌లో అందాల్సిన పీపీఆర్ ఇంజక్షన్లు, నట్టల మందులు ఇంకా అందలేదని, టీకాలు వేయకపోవడంతో జీవాలకు వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. మండలానికి ప్రత్యేకంగా పశువైద్యాధికారిని నియమించాలని కోరారు. సంఘం గౌరవ అధ్యక్షుడు బాలయ్య, ఉపాధ్యక్షుడు నాగరాజు, సభ్యులు మహేశ్, ఎల్లయ్య, రాములు, శ్రీను, వేణు, రాజయ్య, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

మానకొండూర్: మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావుతో కలిసి శుక్రవారం రాత్రి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో వీరుల విగ్రహాలను ఏర్పాటు చేయడం పట్ల యూత్ సభ్యులను అభినందించారు. గ్రామంలో యువకుల ఐక్యత ఎప్పటికీ కొనసాగాలని సూచించారు. శివాజీ గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. జెడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ మురళీధర్‌రావు, ఉపసర్పంచ్ రజితభాస్కర్, ఎంపీటీసీ కవితపీతాంబార్‌రావు, శివాజీ యూత్ సాయికృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నరేశ్, కోశాధికారి భూపతి రాము,యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ

తిమ్మాపూర్: మండలంలోని మహాత్మానగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నల్లగొండ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు మానకొండూర్ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే, సర్పంచ్, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పోరండ్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు మాడిశెట్టి రాజు పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు నర్సింగరావు, రమేశ్, దేవేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అశోక్ రెడ్డి, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


యువకులతో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

చిన్నారులకు అక్షరాభ్యాసం


అక్షరాభ్యాసం చేయిస్తున్న పుల్లాచారి


రామడుగు: వన్నారంలో..

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్‌అభియాన్‌లో భాగంగా శుక్రవారం చిన్నారులకు సర్పంచ్ తాటికొండ పుల్లాచారి అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిరుమల, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని వన్నారం, వెంకట్రావుపల్లి గ్రామాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ వారోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఐసీడీఎస్ ఏసీడీపీవో సౌందర్య, సూపర్‌వైజర్లు సుధారాణి, జయప్రద మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మంచి పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే వ్యాధుల బారినపడకుండా ఉంటామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జాడి లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు శ్రీ దేవి, భారతి, కనకలక్ష్మి, అంజలి, ప్రేమలత, భాగ్యలక్ష్మి, రేణుక పలువురు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులకు సీమంతం నిర్వహించి పిల్లలకు పౌష్టికాహారం అందించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, వైస్ ఎంపీపీ రమేశ్, ఎంపీటీసీ కవిత, ఐసీడీఎస్ ఏసీడీపీవో అరవింద, సూపర్‌వైజర్లు స్రవంతి, కవిత పాల్గొన్నారు.

దేశాయిపేటలో గడపగడపకూ కాంగ్రెస్

చొప్పదండి: మండలంలోని దేశాయిపేటలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నారెడ్డి, రవీందర్, అశోక్, రంగయ్య, తిరుపతిరెడ్డి, రాములు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌టౌన్: సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం శుక్రవారం సంఘీభావం తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, హెల్త్ ఇన్‌స్రూ ఎక్స్‌గ్రేషియా, విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెగ్యులరైజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం, నాయకులు

కన్నుల పండువగా రథయాత్ర

హుజూరాబాద్: శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం శ్రీకృష్ణుడి విగ్రహం ప్రతిష్ఠించి మూడు రోజుల పాటు పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. పురవీధుల గుండా స్వామివారి రథయాత్ర కన్నుల పండువగా సాగింది. భక్తులు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ మొక్కులు చెల్లించుకున్నారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షుడు, సభ్యులు రవీందర్‌రెడ్డి, రాంబాబు, శ్రీదేవి, వంశీ, తిరుపతి,కుమార్, సతీశ్, గోపి, రామస్వామి ఉన్నారు.

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామంలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని గ్రామ కూడలి వద్ద ఉట్టికొట్టే కార్యక్రమం గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. యూత్ సంఘాల సభ్యులు, యువకులు పోటీపడి కార్యక్రమంలో పాల్గొన్నారు. వేడుకను ప్రజలుఆసక్తిగా వీక్షించారు.

ఇల్లందకుంట: కృష్ణాష్టమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని దేవాలయంలో ఉట్టికొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఉదయం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పురవీధుల్లో పల్లకిలో స్వామివారిని ఊరేగించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్, అర్చకులు శేషం రామాచార్యులు, వంశీధరాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


హుజూరాబాద్: స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు